

విజన్ పక్షం

PRGI.TGBIL/26/A0206



అక్టోబరు 13 నాటికి బంగాళాఖాతంలో అల్పపీడనం.. వాయుగుండంగా మారే చాన్స్

సంపుటి:-01, సంచిక:-128, శనివారం 03-10-2026, పేజీలు:-4, వెల: 2/-, ఎడిటర్:- ఎల్లని రాజేశ్వర్ గౌడ్ , పబ్లిషర్స్ : తెలంగాణ , ఆంధ్రప్రదేశ్

మా ఆస్తులు మీ ఆస్తులు విచారణకు సిద్ధమా?


సీఎం రేవంత్‌కు కేటీఆర్ సవాల్!

- రేవంత్‌కు కేటీఆర్ బహిరంగ సవాల్
- రెండు కుటుంబాల ఆస్తులపై విచారణకు డిమాండ్
- సిట్టింగ్ జడ్జితో విచారణ జరపాలని కోరిన కేటీఆర్
- తప్పు తేలితే శిక్షకు సిద్ధమన్న కేటీఆర్
- ప్రభుత్వ హామీలపై పోరాటం కొనసాగిస్తామన్న కేటీఆర్



2లో

బీఆర్ఎస్‌తో పొత్తు, ఖైరతాబాద్‌లో బీజేపీ పోటీపై కిషన్ రెడ్డి ఏమన్నారంటే?



2లో

- బీఆర్ఎస్‌తో బీజేపీ పొత్తు పెట్టుకోబోదని స్పష్టం చేసిన కిషన్ రెడ్డి
- ఓటమి భయంతోనే కాంగ్రెస్ ఈసీపై దాడి చేస్తోందని ఆరోపణ
- హిందువుల మనోభావాలను దెబ్బతీసేలా సీఎం రేవంత్ వ్యాఖ్యలు
- కాంగ్రెస్ దొంగ ఓట్లను చేర్పించే ప్రయత్నం చేస్తోందని విమర్శ

ఖైరతాబాద్ లో బీఆర్ఎస్‌తో పొత్తు పెట్టుకునే ప్రసక్తే లేదని కేంద్ర మంత్రి, తెలంగాణ బీజేపీ నాయకుడు జి. కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. తెలంగాణ రాజకీయాల్లో ఈ పొత్తుపై జరుగుతున్న ఊహాగానాలకు ఆయన తెరదించారు. ఖైరతాబాద్ అసెంబ్లీ నియోజకవర్గంలో గత ఎన్నికల్లో స్వల్ప తేడాతో ఓటమి పాలయ్యామని, అయితే ఈసారి బీజేపీ విజయం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. రాబోయే ఎన్నికల్లో బీజేపీ ఒంటరిగానే ముందుకు వెళుతుందని స్పష్టం చేశారు. గురువారం హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణలోని ప్రాజెక్టులకు కేంద్ర ప్రభుత్వం పూర్తిస్థాయిలో సహకరిస్తోందని కిషన్ రెడ్డి తెలిపారు. ముఖ్యంగా యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్‌కు బొగ్గు కేటాయింపులపై సానుకూల నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు. అయితే, సింగరేణి బొగ్గును వినియోగించుకునేలా

రేవంత్ రెడ్డిపై కిషన్ రెడ్డి తీవ్ర విమర్శలు



- శివుడు, రాముడిపై రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఆగ్రహం
- దేవుళ్లను కూడా రాజకీయాల్లోకి లాగడంపై కిషన్ రెడ్డి అభ్యంతరం
- ఇచ్చిన హామీలు పక్కనపెట్టి కొత్త వివాదాలు సృష్టిస్తున్నారని ఆరోపణ

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు శుభవార్త

రాష్ట్రంలోని ప్రభుత్వ ఉద్యోగులకు, రిటైర్డ్ ఉద్యోగులకు రెండు డీఏలు మంజూరు చేసేందుకు ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన మంత్రివర్గం ఆమోదం తెలిపింది. 2024 నుంచి బకాయి ఉన్న డీఏల్లో రెండు డీఏలను వెంటనే మంజూరు చేయాలని నిర్ణయించింది. ఎరియర్స్‌ను వాయిదాల్లో చెల్లిస్తారు. ఆర్థికంగా భారమైనప్పటికీ ఇటీవల ఉద్యోగ సంఘాలతో జరిపిన చర్చల సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు ఉద్యోగులకు డీఏ, పెన్షనర్లకు డీఆర్ మంజూరు చేసేందుకు ముఖ్యమంత్రి గారు ఆమోదం తెలిపారు. ఈ నిర్ణయంతో ప్రభుత్వంపై ఏటా రూ.2500 కోట్ల భారం పడనుంది. రాష్ట్రంలో ఎల్‌నినో కారణంగా తలెత్తిన పరిస్థితులపై డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో జరిగిన మంత్రిమండలి సమావేశం సుదీర్ఘంగా చర్చించింది. ప్రస్తుత వర్షాకాలంలో దాదాపు 17 శాతం వర్షపాతం లోటు ఉంది. నిన్నటితో రుతుపవనాల కాలం కూడా ముగిసింది. దాదాపు 235 మండలాల్లో తీవ్ర వర్షాభావంతో కరువు పరిస్థితులు నెలకొన్నాయి. కరువు ప్రాంతాల్లో తక్షణం



2లో

ఖైరతాబాద్ టికెట్ అడిగే హక్కు నాకుంది


బీజేపీ సీనియర్ నేత కీలక వ్యాఖ్యలు



- అవకాశం ఇస్తే పోటీ చేస్తానంటున్న చింతల రామచంద్రారెడ్డి
- టికెట్‌పై తుది నిర్ణయం పార్టీ అధిష్ఠానినేదనని వ్యాఖ్య
- దానం అనర్హతపై బీజేపీ న్యాయపోరాటం చేసిందని వ్యాఖ్య
- ఉప ఎన్నికపై బీజేపీలో టికెట్ ఆశావహుల పోటీ- మిగతా 2 లో

షైదుబాయ్ విమానంలో అసలేం జరిగింది?

- ప్లంబర్ ను నెతన్యాహు ఎందుకు అభినందించారు?
- దుబాయ్-టెల్ అవీవ్ విమానంలో పైలట్‌పై దాడి చేసి విమానాన్ని కూల్చేసే కుట్ర
- ప్రాణాలకు తెగించి కాక్‌పిట్ డోర్ తెరిచిన భారతీయ కెప్టెన్ స్మిత్ మచ్ఛర్
- కాక్‌పిట్‌లోకి దూసుకెళ్లి దాడిని అడ్డుకుని విమానాన్ని కాపాడిన ఇజ్రాయెలీ ప్లంబర్
- "పెద్ద అడ్డంకి తొలగించావ్" అంటూ ప్రయాణికుడిని మెచ్చుకున్న ప్రధాని నెతన్యాహు



2 లో..

డ్వాక్రా రుణంతో వ్యాపారం వాట్సాప్‌తో ఇంటికే సరుకులు!

- రేపల్లెలో డ్వాక్రా మహిళ జేజమ్మతో సీఎం చంద్రబాబు ముఖాముఖి
- డ్వాక్రా రుణంతో కిరాణా వ్యాపారం.. వాట్సాప్‌తో ఆర్డర్ల స్వీకరణ
- 'వన్ ఫ్యామిలీ-వన్ ఎంట్రప్రెన్యూర్' స్ఫూర్తిదాయకమన్న మహిళ
- స్వయం ఉపాధితో మహిళలు ఎదగాలని సీఎం చంద్రబాబు పిలుపు
- లబ్ధిదారునికి వృద్ధాప్య పింఛను అందజేసిన ముఖ్యమంత్రి



స్వయం సహాయక సంఘాల ద్వారా లభించే రుణాలను సద్వినియోగం చేసుకుని మహిళలు - మిగతా 2 లో

మా ఆస్తులు.. మీ ఆస్తులు.. విచారణకు సిద్ధమా?

మొదటిపేజీ తరువాయి – తెలంగాణ రాజకీయాల్లో ఆస్తుల వ్యవహారం మరోసారి వేడెక్కింది. సీఎం రేవంత్‌రెడ్డికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బహిరంగ సవాల్ విసిరారు. తమ కుటుంబ ఆస్తులతో పాటు రేవంత్‌రెడ్డి కుటుంబ ఆస్తులపైనా సుప్రీంకోర్టు లేదా హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని కోరారు. ఈ విచారణలో తమ తప్పు తేలితే ఎలాంటి శిక్షకైనా సిద్ధమని కేటీఆర్ ప్రకటించారు. సిరిసిల్ల పర్యటనలో సీఎం రేవంత్‌రెడ్డి తమ కుటుంబ ఆస్తులపై చేసిన ఆరోపణలకు కేటీఆర్ స్పందించారు. వ్యాపారం చేయడం తప్పా? అని ప్రశ్నించారు. తాను 2006లో హోటల్ వ్యాపారం ప్రారంభించానని చెప్పారు. ప్రస్తుతం మూడు హోటళ్లు ఉన్నాయని తెలిపారు. తన ఆస్తుల వివరాలను ఎన్నికల అఫిడవిట్లలో వెల్లడించానని పేర్కొన్నారు. సిరిసిల్లలో చేనేత కార్మికుల సమస్యలను సీఎం పట్టించుకోలేదని కేటీఆర్ విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆత్మహత్య చేసుకున్న 35 మంది చేనేత కార్మికుల కుటుంబాలకు కనీసం రూ.10 లక్షల పరిహారం ప్రకటిస్తారని ఆశించామని చెప్పారు. అయితే సీఎం తన పర్యటనలో రాజకీయ విమర్శలకే పరిమితమయ్యారని ఆరోపించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలుపై ప్రశ్నిస్తున్నందుకే తమ కుటుంబంపై ఆరోపణలు చేస్తున్నారని కేటీఆర్ అన్నారు. ప్రజల దృష్టిని మళ్లించేందుకే ప్రభుత్వం ఇలాంటి రాజకీయాలు చేస్తోందని విమర్శించారు. ఇక హామీలు అమలు చేసే వరకు ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూనే ఉంటామని కేటీఆర్ స్పష్టం చేశారు. ప్రజా సమస్యలపై పోరాటం కొనసాగిస్తామని చెప్పారు.

బీఆర్ఎస్‌తో పాత్తు, ఖైరతాబాద్‌లో బీజేపీ పోటీపై కిషన్ రెడ్డి ఏమన్నారంటే?

మొదటిపేజీ తరువాయి – ఈ ప్లాంట్‌కు ఎందుకు రూపకల్పన చేయలేదో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మాజీ సీఎం కేసీఆర్ ప్రజలకు సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ వైఖరిని కిషన్ రెడ్డి తీవ్రంగా ఎండగట్టారు. రాహుల్ గాంధీ రాజ్యాంగబద్ధమైన సంస్థలపై, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్‌పై అనుచిత విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. దేశంలో మార్పు అనేది ప్రజల నిర్ణయంపై ఆధారపడి ఉంటుందే తప్ప, రాహుల్ గాంధీ వల్ల సాధ్యం కాదన్నారు. శివుడు, రాముడిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు హిందువుల మనోభావాలను దెబ్బతీశాయని, వాటిని బీజేపీ తీవ్రంగా ఖండిస్తోందని పేర్కొన్నారు. ఓటమి భయంతోనే కాంగ్రెస్ సహా ఇతర విపక్షాలు కేంద్ర ఎన్నికల సంఘంపై, బీజేపీపై అసత్య ఆరోపణలు చేస్తున్నాయని కిషన్ రెడ్డి విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ ప్రాంతాల వారీగా ప్రజల మధ్య చిచ్చుపెడుతోందని, తొలగించిన ఓట్లను (మరణించిన వారు, అక్రమ చొరబాటుదారులు) తిరిగి ఓటర్ల జాబితాలో చేర్పించేందుకు ప్రయత్నిస్తోందని ఆరోపించారు. ఖైరతాబాద్‌లో బీజేపీ గెలుపు తథ్యమని, తమ పార్టీ ఓట్లను దొంగిలించదని, కేవలం ప్రజల హృదయాలను గెలుచుకుంటుందని ఆయన వ్యాఖ్యానించారు.c

రేవంత్ రెడ్డిపై కిషన్ రెడ్డి తీవ్ర విమర్శలు

మొదటిపేజీ తరువాయి – ఇటీవల చేసిన వ్యాఖ్యలపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తీవ్రస్థాయిలో మండిపడ్డారు. పరమేశ్వరుడు పేదల దేవుడని, శ్రీరాముడు ధనికుల దేవుడని సీఎం చేసిన వ్యాఖ్యలు మతం పేరుతో ప్రజల మధ్య విభేదాలు సృష్టించేలా ఉన్నాయని ఆయన ఆరోపించారు. ఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ ఆయన ఈ విమర్శలు చేశారు. ముఖ్యమంత్రి తన వ్యాఖ్యలతో ఏకంగా దేవుళ్లను కూడా రాజకీయాల్లోకి లాగారని కిషన్ రెడ్డి అభ్యంతరం వ్యక్తం చేశారు. శివుడు, రాముడి పేర్లతో చేసిన ఈ వ్యాఖ్యలు యావత్ హిందూ సమాజాన్ని అవమానించేలా ఉన్నాయని, హిందువుల మధ్య అనవసర గొడవలు పెట్టే ప్రయత్నమని అన్నారు. గత ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం పక్కనపెట్టి, ఇలాంటి కొత్త వివాదాలను ముందుకు తెస్తోందని ఆరోపించారు. ప్రజలను విభజించడం కాంగ్రెస్ పార్టీకి ఎప్పటినుంచో ఉన్న అలవాటు అని ఆయన వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి ఒక సవాల్ విసిరారు. "హిందూ దేవుళ్లపై మాట్లాడిన విధంగా ఇతర మతాల దేవుళ్ల గురించి మాట్లాడే ధైర్యం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఉందా?" అని ఆయన ప్రశ్నించారు.

ఖైరతాబాద్ టికెట్ అడిగే హక్కు నాకుంది

మొదటిపేజీ తరువాయి – ఖైరతాబాద్ అసెంబ్లీ ఉప ఎన్నిక నేపథ్యంలో బీజేపీ నేత చింతల రామచంద్రారెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. ఖైరతాబాద్ టికెట్ అడిగే హక్కు తనకు ఉందని స్పష్టం చేశారు. పార్టీ అధిష్ఠానం ఎవరిని అభ్యర్థిగా నిలబెట్టాలన్నది నిర్ణయిస్తుందని, తాను మాత్రం టికెట్ ఆశిస్తున్నానని చెప్పారు. దానం నాగేందర్ పార్టీ మారి కాంగ్రెస్ తరపున లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేసిన సమయంలోనే ఆయన ఎమ్మెల్యే పదవి రద్దు కావాల్సిందని చింతల అన్నారు. దానం అనర్హత కోసం బీజేపీ న్యాయపోరాటం చేసిందని తెలిపారు. హైకోర్టుతో పాటు సుప్రీంకోర్టులోనూ పోరాడామని చెప్పారు. తమ ప్రయత్నాల ఫలితంగానే దానం నాగేందర్‌పై అనర్హత వేటు పడిందని పేర్కొన్నారు. దానం నాగేందర్ ఖైరతాబాద్ నుంచి బీఆర్ఎస్ టికెట్‌పై 2023లో ఎమ్మెల్యేగా గెలిచిన విషయం తెలిసిందే. ఆ తర్వాత 2024 లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా సికింద్రాబాద్ నుంచి పోటీ చేశారు. ఈ వ్యవహారంపై దాఖలైన పిటిషన్లను విచారించిన తెలంగాణ హైకోర్టు ఆయనను అనర్హుడిగా ప్రకటించింది. సుప్రీంకోర్టు కూడా హైకోర్టు తీర్పులో జోక్యం చేసుకునేందుకు నిరాకరించింది. దీంతో ఖైరతాబాద్ అసెంబ్లీ స్థానం ఖాళీ అయింది. ఇదే సమయంలో ఖైరతాబాద్ ఉప ఎన్నికపై బీజేపీలో టికెట్ ఆశిస్తున్న నేతల సంఖ్య పెరుగుతోంది. చింతల రామచంద్రారెడ్డి గతంలో ఖైరతాబాద్ నుంచి ప్రాతినిధ్యం వహించారు. తాజాగా ఆయన చేసిన వ్యాఖ్యలు టికెట్ రేసుపై ఆసక్తిని పెంచాయి. అయితే అభ్యర్థి ఎంపికపై తుది నిర్ణయం పార్టీ నాయకత్వమే తీసుకుంటుందని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్రంలో బీజేపీ ఎనిమిది లోక్‌సభ స్థానాలు గెలిచిందని చింతల గుర్తుచేశారు. గ్రాడ్యుయేట్, టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లోనూ పార్టీ విజయం సాధించిందన్నారు. ఖైరతాబాద్‌లోనూ బీజేపీ గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. తాను ఇప్పటివరకు ఖైరతాబాద్‌ను వదిలి ఎక్కడికీ వెళ్లలేదని, పార్టీ అవకాశం ఇస్తే బరిలోకి దిగుతానని చెప్పారు.

చదువుకు చేయూత.. నిరుపేద విద్యార్థికి అండగా గుమ్మడి రాజలింగం ఫౌండేషన్

స్కూల్ బుక్స్, పెన్నులు, ఎగ్జామ్ ప్యాడ్, బ్యాగ్....



కూకట్‌పల్లి నిలువుటద్దం ప్రతినిధి: కూకట్‌పల్లి నియోజకవర్గం బాలాజీనగర్‌లోని గుమ్మడి రాజలింగం ఫౌండేషన్, శ్రేష్ఠ ఐ క్లినిక్ అధినేత డా. గుమ్మడి కిరణ్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమం నిర్వహించారు. ఆర్థికంగా వెనుకబడిన కుటుంబానికి చెందిన ఓ నిరుపేద విద్యార్థికి విద్యా అవసరాలను గుర్తించి స్కూల్ బుక్స్, పెన్నులు, ఎగ్జామ్ ప్యాడ్, వాటర్ బాటిల్, స్కూల్ బ్యాగ్ తదితర సామగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా డా. గుమ్మడి కిరణ్ మాట్లాడుతూ, సమాజంలో ఆపన్నులకు అండగా నిలవడం, అవసరమైన సమయంలో సహాయం అందించడం నిజమైన మానవత్వానికి నిదర్శనమని అన్నారు. ముఖ్యంగా ఆర్థిక ఇబ్బందుల కారణంగా విద్యకు దూరం కాకుండా పేద, నిరుపేద కుటుంబాలకు చెందిన విద్యార్థులను ప్రోత్సహించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పేర్కొన్నారు. గుమ్మడి రాజలింగం ఫౌండేషన్ ద్వారా విద్య, ఆరోగ్యం, మానవ సేవలకు ప్రాధాన్యతనిస్తూ వివిధ సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇందులో భాగంగా ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు చెందిన పిల్లలకు స్కూల్ బ్యాగులు, విద్యా సామగ్రిని అందించడంతో పాటు, అవసరమైన పెద్దలకు దుప్పట్లు పంపిణీ చేస్తున్నామని చెప్పారు. విద్యార్థులకు అవసరమైన పుస్తకాలు, ఇతర సామగ్రిని అందించిన సమయంలో వారి ముఖాల్లో కనిపించిన ఆనందం తమకు ఎంతో సంతృప్తిని కలిగించిందని డా. గుమ్మడి కిరణ్ అన్నారు. "పిల్లల ముఖాల్లో కనిపించే చిరునవ్వులే మా సేవా కార్యక్రమాలకు నిజమైన బహుమతి" అని పేర్కొన్నారు. ఫౌండేషన్ స్థాపకులు గుమ్మడి రాజలింగం ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే తమ ప్రధాన లక్ష్యమని ఆయన తెలిపారు. విద్య, ఆరోగ్యం, మానవ సేవ అనే మూడు ప్రధాన మార్గాల్లో నిరంతరం సేవా కార్యక్రమాలను కొనసాగిస్తూ, సమాజంలో అవసరమైన ప్రతి ఒక్కరికీ తమ వంతు సహాయం అందించేందుకు కృషి చేస్తామని స్పష్టం చేశారు. చిన్న సహాయం సైతం ఒకరి జీవితంలో పెద్ద మార్పుకు దారితీయగలదని, అందుకే సేవా కార్యక్రమాలను కేవలం ఒక కార్యక్రమంగా కాకుండా సామాజిక బాధ్యతగా భావిస్తున్నామని తెలిపారు. భవిష్యత్తులోనూ మరిన్ని సేవా కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించి, పేదలు, నిరుపేదలు, ఆపన్నులకు అండగా నిలవడానికి గుమ్మడి రాజలింగం ఫౌండేషన్ నిరంతరం కృషి చేస్తుందని డా. గుమ్మడి కిరణ్ వెల్లడించారు. ఈ సేవా కార్యక్రమానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ ఆయన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థికి అవసరమైన విద్యా సామగ్రి అందడంతో కుటుంబ సభ్యులు సంతోషం వ్యక్తం చేస్తూ ఫౌండేషన్‌కు ధన్యవాదాలు తెలిపారు.

ఉద్యోగాల భర్తీ నోటిఫికేషన్ పకడ్బందీగా ఉండాలి

మొదటిపేజీ తరువాయి – సమస్యలు తలెత్తకుండా పకడ్బందీగా నోటిఫికేషన్లు విడుదల చేయాలని విద్యా, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ అధికారులను స్పష్టంగా ఆదేశించారు. జాబ్ కేలండర్-2026 అమలుపై ఆయన అధ్యక్షతన ఏర్పాటైన మంత్రుల బృందం బుధవారం ఉండవల్లిలోని ఆయన నివాసంలో ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించింది. ఈ సమావేశానికి పలువురు మంత్రులు ఆన్‌లైన్ ద్వారా హాజరు కాగా, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సహా కీలక అధికారులు పాల్గొన్నారు. రాష్ట్రంలోని వివిధ శాఖల్లో ఖాళీగా ఉన్న పోస్టులు, వాటి భర్తీకి అనుసరించాల్సిన విధివిధానాలపై అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా మంత్రుల బృందానికి వివరించారు. జాబ్ కేలండర్-2026లో భాగంగా ప్రకటించిన 10,060 ఉద్యోగాలను మొత్తం నాలుగు దశల్లో భర్తీ చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఇందులో భాగంగా తొలి దశలో వివిధ విశ్వవిద్యాలయాల్లో ఖాళీగా ఉన్న 1,523 అధ్యాపక పోస్టుల భర్తీకి ఈ ఏడాది మే 15నే నోటిఫికేషన్ జారీ చేసిన విషయాన్ని అధికారులు గుర్తు చేశారు. రెండో దశ కింద 3,168 పోస్టులకు వాస్తవానికి ఆగష్టు 15న నోటిఫికేషన్ విడుదల చేయాల్సి ఉంది. అయితే, రాష్ట్రపతి ఉత్తర్వుల అమలులో ఎదురైన కొన్ని సాంకేతిక ఇబ్బందులు, ఉద్యోగ సంఘాల నుంచి వచ్చిన వినతుల నేపథ్యంలో ఈ ప్రక్రియలో స్వల్ప జాప్యం జరిగింది. ఈ కారణాలను పరిగణనలోకి తీసుకున్న మంత్రుల బృందం, రెండో దశ నోటిఫికేషన్‌ను సెప్టెంబర్ 15న విడుదల చేయాలని నిర్ణయించింది.

3, 4 దశల నోటిఫికేషన్లు అక్టోబర్‌లో

జాబ్ కేలండర్‌ను వేగంగా పూర్తి చేసేందుకు వీలుగా మూడు, నాలుగు దశల ఉద్యోగాల భర్తీకి సంబంధించిన నోటిఫికేషన్‌ను ఒకేసారి అక్టోబర్ 15న విడుదల చేయాలని మంత్రి లోకేశ్ అధికారులను ఆదేశించారు. మూడో దశలో 2,388 పోస్టులు, నాలుగో దశలో 2,981 పోస్టులు భర్తీ చేయనున్నారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ఆయా శాఖల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఖాళీలను భర్తీ చేయాలని, ఆ దిశగా అధికారులు వెంటనే చర్యలు చేపట్టాలని సూచించారు. రెండో దశలో భర్తీ చేయనున్న 3,168 పోస్టుల్లో అత్యధికంగా 2,225 పోస్టులు హోంశాఖ పరిధిలోనే ఉన్నాయని అధికారులు తెలిపారు. గ్రూప్-1లో ప్రస్తుతం గుర్తించిన పోస్టుల సంఖ్యను మరింత పెంచాల్సిన అవసరం ఉందని మంత్రుల బృందం ఈ సందర్భంగా అభిప్రాయపడింది. మొత్తం 10,060 పోస్టుల భర్తీ ప్రక్రియలో ఎలాంటి వివాదాలకు తావివ్వకుండా, సకాలంలో పూర్తి చేసి, ప్రతి ఏటా జాబ్ కేలండర్ విడుదల చేసే సంప్రదాయాన్ని కొనసాగించాలని లోకేశ్ దిశానిర్దేశం చేశారు. జాబ్ కేలండర్-2026కు సంబంధించిన పూర్తిస్థాయి ఖాళీల వివరాలను ఈ నెల 6న జరగనున్న కేబినెట్ సమావేశం ముందు ఉంచనున్నట్లు తెలిపారు. ఈ సమీక్షలో మంత్రులు వంగలపూడి అనిత, పి. నారాయణ, కొండపల్లి శ్రీనివాస్, కందుల దుర్గేష్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జి.సాయి ప్రసాద్, జీఏడీ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి షంషేర్ సింగ్ రావత్, పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు చైర్మన్ రాజీవ్ కుమార్ మీనా, ఆర్థికశాఖ కార్యదర్శి వినయ్ చంద్, ఏపీపీఎస్సీ కార్యదర్శి రవి సుభాష్ పాల్గొన్నారు.

కాళేశ్వరం నుంచి నీటి చుక్క వాడకుండా అత్యధిక ధాన్యం పండించిన తెలంగాణ

మొదటిపేజీ తరువాయి – భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు. న్యూఢిల్లీ పర్యటనలో ఉన్న ఆయన బుధవారం మీడియాతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ కట్టిన వారం రోజుల్లోనే లీక్ అయిందన్నారు. ఈ విషయం బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్‌కి కూడా తెలుసునని పేర్కొన్నారు. ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రమణారెడ్డి సహా అధికారులపై చర్యలు తీసుకోవాలని చెప్పినా పట్టించుకోలేదని అన్నారు. సుమారు మూడేళ్లుగా నిరుపయోగంగా ఉన్న ప్రాజెక్టుకు రూ.16 వేల కోట్ల వడ్డీ రూపంలో కడుతున్నామని వివరించారు. కాళేశ్వరంపై బీఆర్ఎస్ పార్టీ పిచ్చి రాజకీయాలు చేస్తోందని మండిపడ్డారు. కానీ ఆ ప్రాజెక్ట్‌తో తాము అలాంటి రాజకీయాలు చేయడం లేదన్నారు. బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ బాధ్యత లేకుండా మాట్లాడడం దురదృష్టకరమని అన్నారు. ఇసుకలో కాళేశ్వరం ఫౌండేషన్ వేశారని గుర్తు చేశారు. ఐఐటీ బాంబే ఆఫ్రి కంపెనీతో సాయిల్ టెస్ట్ చేయించామని పేర్కొన్నారు. బ్యారేజీలు ప్రమాదకర పరిస్థితుల్లో ఉన్నాయని.. అంటే అది ఓపెన్ చేస్తే ప్రజలకు ఏమైనా అయితే ప్రభుత్వం బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. బీఆర్ఎస్ పార్టీ కక్కుర్తి, అసమర్థత వలన కాళేశ్వరం కూలిపోయిందని విమర్శించారు. అయితే కాళేశ్వరం విషయంలో తమకు రాజకీయ దురుద్దేశం లేదని స్పష్టం చేశారు. కాళేశ్వరం విషయంలో బిఆర్ఎస్ పార్టీ బూటకపు ప్రచారం చేస్తుందని ఆరోపించారు. మేడిగడ్డ బ్యారేజ్ నుంచి కన్నెపల్లి పంపు హౌస్‌కు18 కిలోమీటర్ల దూరం ఉందన్నారు. అన్నారం బ్యారేజ్‌కి రంధ్రాలు ఉన్నాయని జపోన్ రిపోర్ట్ ఇచ్చిందని గుర్తు చేశారు. చీఫ్ మొదట ప్రిలిమినరీ రిపోర్ట్ నవంబర్ 23 ఇచ్చిందని అన్నారు. కమీషన్ల కోసం ఫౌండేషన్ చూసుకోకుండా కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మించారని మండిపడ్డారు. బీఆర్ఎస్‌కు రూ. 1400 కోట్లు కాళేశ్వరం కాంట్రాక్టర్లు చెక్ రూపంలో ఇచ్చారని కల్వకుంట కవిత చెప్పారని..అది వాస్తవమని పేర్కొన్నారు. తనకు తెలిసి తాము అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక్క ప్రాజెక్టు కూడా మేఘా సంస్థకు ఇవ్వలేదన్నారు. ఎన్డీఎస్ఏ ఇచ్చిన రిపోర్ట్ ఆధారంగా సీబీఐకి లేఖ రాశామని చెప్పారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి 24 గంటల్లో సీబీఐ విచారణ జరిపిస్తామని ప్రకటించారని గుర్తు చేశారు. ధాన్యం కుంభకోణం చేసిన వారిని అరెస్ట్ చేస్తామన్నారు. నాదీజ టన్నులు తమ హయంలో పూర్తి చేసి ఎన్నికలకు వెళ్తామని ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటించారు.

ఫ్లైదుబాయ్ విమానంలో అసలేం జరిగింది?

సౌదీ అరేబియాలో విమానం సురక్షిత ల్యాండింగ్

మొదటిపేజీ తరువాయి – దుబాయ్ నుంచి టెల్ అవీవ్ వెళ్తున్న ఫ్లైదుబాయ్ విమానంలో ఓ పెను ప్రమాదం తృటిలో తప్పింది. మరో 9/11 తరహా విధ్వంసాన్ని తలపించే కుట్రను ఓ ప్రయాణికుడి సాహసం, పైలట్ అసాధారణ ధైర్యం భగ్నం చేశాయి. విమానాన్ని కాపాడి హీరోగా నిలిచిన ఇజ్రాయెలీ ప్లంబర్‌ను ఆ దేశ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఆయన చేసిన చమత్కారభరిత వ్యాఖ్య అందరినీ ఆకట్టుకుంది.

అసలేం జరిగిందంటే..

ఫ్లైదుబాయ్‌కు చెందిన ఖ్ఖీ1073 విమానం దుబాయ్ నుంచి టెల్ అవీవ్‌కు బయలుదేరింది. విమానం గాల్లో ఉండగా, ఒమాన్‌కు చెందిన సహ పైలట్ అకస్మాత్తుగా భారతీయ పైలట్, కెప్టెన్ స్మిత్ మచ్ఛర్‌పై కత్తితో దాడికి పాల్పడ్డాడు. అనంతరం విమానాన్ని నియంత్రణలోకి తీసుకుని, దాన్ని అత్యంత వేగంగా కిందకు డైవ్ చేయించాడు. తీవ్ర రక్తస్రావంతో ప్రాణాపాయ స్థితిలో ఉన్నప్పటికీ, కెప్టెన్ మచ్ఛర్ ధైర్యం కోల్పోకుండా కాక్‌పిట్ డోర్‌ను తెరిచి సహాయం కోసం గట్టిగా అరిచారు.

రంగంలోకి దిగిన ప్లంబర్



విమానం ఒక్కసారిగా కిందకు పడిపోవడం, కాక్‌పిట్ నుంచి అరుపులు వినపడటంతో యానివ్ హయన్ అనే ఇస్రేలీ ప్రయాణికుడు అప్రమత్తమయ్యాడు. వెంటనే కాక్‌పిట్‌లోకి దూసుకెళ్లి, దాడికి పాల్పడుతున్న సహ పైలట్‌ను వెనక్కి లాగేశాడు. అనంతరం విమానం కంట్రోల్స్‌ను పైకి లాగి దాన్ని స్థిరీకరించాడు. తాను చూసిన 'ఎయిర్ క్రాష్ ఇన్వెస్టిగేషన్' అనే టీవీ సిరీస్ ద్వారా విమాన నియంత్రణలపై తనకు కొంత అవగాహన ఉందని హయన్ తర్వాత చెప్పడం విశేషం. హయన్‌తో పాటు ఇతర ప్రయాణికులు, విమానంలో ఉన్న ఆఫ్-డ్యూటీ పైలట్ల సహాయంతో పరిస్థితిని అదుపులోకి తెచ్చారు. అనంతరం విమానాన్ని సమీపంలోని సౌదీ అరేబియాలోని తబూక్ విమానాశ్రయంలో సురక్షితంగా ల్యాండ్ చేశారు.

"పెద్ద అడ్డంకి తొలగించారు"

ఈ ఘటన అనంతరం ఇస్రేల్ చేరుకున్న యానివ్ హయన్‌ను ప్రధాని నెతన్యాహు బెన్ గురియన్ విమానాశ్రయంలో వ్యక్తిగతంగా కలుసుకున్నారు. ఆ సమయంలో హయన్ దుస్తులపై ఇంకా రక్తపు మరకలు ఉన్నాయి. ఆయనను అభినందించిన నెతన్యాహు, "మీరు జీవనోపాధి కోసం ఏం చేస్తుంటారు?" అని అడిగారు. అందుకు హయన్, "నేను ప్లంబర్‌ను, డ్రైనేజీల్లో పేరుకుపోయిన అడ్డంకులను తొలగిస్తాను" అని బదులిచ్చారు. దానికి నెతన్యాహు నవ్వుతూ, "ఈసారి మీరు నిజంగానే చాలా పెద్ద అడ్డంకిని తొలగించారు" అని చమత్కరించి ప్రశంసించారు. ఈ ఘటనపై ఇస్రేల్ దర్యాప్తులో పాలుపంచుకుంటుందని, దీని వెనుక ఇరాన్ హస్తం ఉందేమోనన్న కోణంలోనూ విచారిస్తామని నెతన్యాహు తెలిపారు. అంతేకాకుండా, హయన్ ప్లంబింగ్ వ్యాపారాన్ని తన సోషల్ మీడియా ఖాతా ద్వారా ప్రమోట్ చేస్తూ ఆయన ధైర్యాన్ని కొనియాడారు. కెప్టెన్ స్మిత్ మచ్ఛర్, ప్రయాణికుడు యానివ్ హయన్ ధైర్యసాహసాల వల్లే వందలాది మంది ప్రాణాలతో బయటపడ్డారని ప్రపంచవ్యాప్తంగా ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి.

డ్వాక్రా రుణంతో వ్యాపారం వాట్సాప్‌తో ఇంటికే సరుకులు!



మొదటిపేజీ తరువాయి – ఆర్థిక స్వావలంబన సాధించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు. ప్రభుత్వ ప్రోత్సాహంతో చిరు వ్యాపారాలు ప్రారంభించి, ఆధునిక సాంకేతికతను జోడించి వాటిని విస్తరించుకోవాలని ఆయన సూచించారు. బాపట్ల జిల్లా రేపల్లెలో నిర్వహించిన 'పేదల సేవలో ఎన్టీఆర్ భరోసా' కార్యక్రమంలో భాగంగా ముఖ్యమంత్రి పర్యటించారు. ఈ సందర్భంగా, రేపల్లె పట్టణంలోని 4వ వార్డులో 'శ్రీలక్ష్మి కిరాణా జనరల్ స్టోర్' యజమాని జి. జేజమ్మతో పాటు ఇతర డ్వాక్రా మహిళలతో ముఖ్యమంత్రి ముఖాముఖి నిర్వహించారు. డ్వాక్రా గ్రూప్ బ్యాంక్ లింకేజీ ద్వారా రూ.2 లక్షల రుణం పొంది, తన కిరాణా దుకాణాన్ని విస్తరించినట్లు జేజమ్మ ఈ సందర్భంగా సీఎంకు వివరించారు. 'పన్ ఫ్యామిలీ--వన్ ఎంట్రప్రెన్యూర్' నినాదం తనకు ఎంతో స్ఫూర్తినిచ్చిందని ఆమె పేర్కొన్నారు. వినియోగదారుల నుంచి వాట్సాప్ ద్వారా ఆర్డర్లు సేకరించి, తన భర్త శ్రీనివాసరావు సహాయంతో నేరుగా ఇళ్లకే డెలివరీ చేస్తున్నామని తెలపడంతో చంద్రబాబు వారి పనితీరును అభినందించారు. ఇదే క్రమంలో పలువురు డ్వాక్రా మహిళలు తమ వ్యాపార ఆలోచనలను, భవిష్యత్తు ప్రణాళికలను ముఖ్యమంత్రితో పంచుకున్నారు. వాట్సాప్ బిజినెస్ వినియోగంపై మహిళలకు ఉన్న అవగాహనను అడిగి తెలుసుకున్న చంద్రబాబు, నూతన వ్యాపార అవకాశాలను అందిపుచ్చుకోవాలని వారికి దిశానిర్దేశం చేశారు. అనంతరం, జేజమ్మ మామగారైన వెంకటరావుకు ముఖ్యమంత్రి స్వయంగా వృద్ధాప్య పింఛను అందజేశారు. పర్యటన ముగింపులో ఆయన డ్వాక్రా మహిళలతో కలిసి గ్రూప్ ఫొటో దిగారు.

'గజ్వేల్ గడీ' తర్వాత ఇప్పుడు 'సిరిసిల్ల గడీ'ని కూలుస్తాం

మొదటిపేజీ తరువాయి – బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను ఉద్దేశించి ఘాటు వ్యాఖ్యలు చేశారు. గతంలో గజ్వేల్ గడీని కూల్చుతామని చెప్పి చేసి చూపించామని, ఇప్పుడు సిరిసిల్ల గడీని కూడా నేలమట్టం చేద్దామని సిరిసిల్ల ప్రజలకు పిలుపునిచ్చారు. కేటీఆర్‌పై వ్యక్తిగత వ్యాఖ్యలు చేస్తూ.. 'పిల్లకాకికి ఏం తెలుసు ఉండేలు దెబ్బ' అంటూ రేవంత్ రెడ్డి మండిపడ్డారు. తన విలువ ఏంటో ఫామ్‌హౌస్‌లో పడుకున్న వారి అయ్యను అడిగితే తెలుస్తుందని అన్నారు. గత రెండున్నరేళ్ల కాంగ్రెస్ పాలనలో సిరిసిల్ల అభివృద్ధికి రూ.1,500 కోట్లు కేటాయించామని సీఎం తెలిపారు. సిరిసిల్ల గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురవేసే నాయకుడిని భవిష్యత్తులో మంత్రిని చేస్తామని ప్రకటించారు. కాంగ్రెస్‌లో సామాజిక న్యాయానికి ప్రాధాన్యం ఇస్తున్నామని చెబుతూ.. తాను సీఎం అయిన తర్వాత సీతక్క వంటి సామాన్యులకు మంత్రి పదవులు దక్కాయని పేర్కొన్నారు.

బతుకమ్మ చీరల్లోనూ కమీషన్లే

బీఆర్ఎస్ అధికారంలో ఉన్న సమయంలో ప్రజలకు ఒరిగిందేమీ లేదని సీఎం విమర్శించారు. టీవీలు, పేపర్లు, స్టార్ హోటళ్లు, ఫామ్‌హౌస్‌లు మాత్రమే సంపాదించుకున్నారని ఆరోపించారు. కరీంనగర్ కలెక్టరేట్‌ను ఇప్పటివరకు ఎందుకు పూర్తి చేయలేదని కేటీఆర్‌ను ప్రశ్నించారు. టెండర్లు దక్కించుకుని కమీషన్లు తీసుకున్నారని, చివరకు బతుకమ్మ చీరల తయారీలోనూ కమీషన్లు తీసుకున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 'పుట్టింటి సారె' పేరుతో ఆడబిడ్డలకు నాణ్యమైన చీరలు అందిస్తున్నామని తెలిపారు. సంక్షేమం, అభివృద్ధిని సమపాళ్లలో కొనసాగిస్తున్నామని చెప్పారు.

దళితులపై చిన్నచూపా?

అసెంబ్లీలో స్పీకర్‌ను దూషించి అవమానించిన ఘనత బీఆర్ఎస్ నాయకులదేనని రేవంత్ రెడ్డి విమర్శించారు. ఎర్రవల్లిలో దళితులు దప్పు కొడితే ఆ ప్రాంతాన్ని పసుపు నీళ్లతో కడిగి అణగదొక్కారని ఆరోపించారు. దళితులంటే బీఆర్ఎస్‌కు అంత చిన్నచూపా అని ప్రశ్నించారు. ఎర్రవల్లి భూముల ఆక్రమణలతో పాటు కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు, సంతోష్‌రావుల అక్రమాస్తులపై లెక్కలు తేలుస్తున్నామని సీఎం అన్నారు. 'ఎట్ హోమ్', 'దక్కన్ స్టార్ హోటల్స్' పేరుతో ఉన్న ఆస్తులు వారి పేర్లకు ఎలా వచ్చాయని ప్రశ్నించారు. అసెంబ్లీలో సమయం లేక కొన్ని విషయాలు చెప్పలేకపోయామని, త్వరలో 'పార్ట్-2'లో అన్ని వివరాలు బయటపెడతామని ప్రకటించారు.

మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన రావుల శేషగిరి



గాజులరామారం,అక్టోబర్02(విజన్ పక్షం దినపత్రిక): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సుభాష్ చంద్రబోస్ నగర్ ఫాదర్ మోడల్ స్కూల్ పరిధి లో గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ సెల్ కో కన్వీనర్,మాజీ కార్పొరేటర్ రావుల శేషగిరి గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసరెడ్డి,రావుల రాజు, సాయి ప్రతాప్,మున్నూరు కాపు శ్రీను,నరసింహ,బిజెపి రోడా మేస్త్రి డివిజన్ అధ్యక్షులు నరేష్ గౌడ్, సత్యనారాయణ,వీరాచారి, కృష్ణ,లక్ష్మణ్ గౌడ్,రమణ, మహేష్ తదితర నాయకులు పాల్గొన్నారు..

మహాత్మ చూపిన మార్గం అనుసరణనీయం

– బిఆర్ఎస్ ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్



చింతల్, అక్టోబర్02(విజన్ పక్షందినపత్రిక): మహాత్మ గాంధీ జయంతిని పురస్కరించుకొని రంగారెడ్డి నగర్ డివిజన్ గాంధీ నగర్ లో నిర్వహించిన గాంధీ జయంతి వేడుకల్లో కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ ముఖ్య అతిథిగా హాజరై మహాత్మ గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సమ సమాజ స్థాపన కేవలం శాంతి,అహింస అనే ఆయుధాల ద్వారానే సాధ్యమని,గాంధీ చూపిన శాంతి,అహింస మార్గాలను అందరూ అనుసరించాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు విజయ్ శేఖర్ గౌడ్,కొలుకుల జగన్,మంత్రి సత్యనారాయణ,గుడిమెట్ల సురేష్ రెడ్డి,డివిజన్ అధ్యక్షులు ఎర్వ శంకరయ్య, జల్దా లక్ష్మి నాథ్,ఎల్లయ్య, అబ్దుల్ ఖాదర్,బాలయ్య, రాములు,శ్రీనివాస్, సత్యనారాయణ, రాజి రెడ్డి,నీలగిరి తిమ్మయ్య, నవీన్,బిర్జు సింగ్,విజయ్, మల్లీశ్వరి,పద్మ,కమలా బాయి,యాదిరెడ్డి,కార్తీక్, బాలు నేత, ఎర్వ సాయి కిరణ్(బంటి),సతీష్ గట్టోజి, గౌస్,అంజన్న,అల్లూ,సోను పలువురు కాలనీ వాసులు పాల్గొన్నారు.

ఈ నెల 4న 'ఓబీసీ సింహగర్జన'

-విజయవంతం చేయాలని బంగారి అశోక్, బోయపల్లి గోవర్ధన్ రెడ్డిల పిలుపు



బాలాపూర్ అక్టోబర్ 2 (విజన్ పక్షం): రాష్ట్రంలో బిసిల హక్కుల సాధన, రాజకీయ ప్రాధాన్యం మరియు సంక్షేమమే ధ్యేయంగా ఈ నెల 4వ తేదీన రాజేంద్రనగర్ నియోజకవర్గం, శంషాబాద్‌లోని గొల్లపల్లిలో నిర్వహించ తలపెట్టిన 'ఓబీసీ సింహగర్జన' బహిరంగ సభను విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు పిలుపునిచ్చారు. షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆధ్వర్యంలో ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమం జరగనుంది. ఈ సందర్భంగా బడంగ్‌పేట్, నాదర్ గుల్ మరియు బాలాపూర్ డివిజన్ పరిధిలోని ఓబిసి నాయకులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున ఈ సభకు తరలివచ్చి జయప్రదం చేయాలని వారు కోరారు. ఈ సందర్భంగా బడంగ్‌పేట్ డివిజన్ అధ్యక్షుడు బంగారి అశోక్, నాదర్ గుల్ డివిజన్ అధ్యక్షుడు బోయపల్లి గోవర్ధన్ రెడ్డి, మహేశ్వరం యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుభాన్ యాదవ్ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు పుట్టగల జగన్, మరియు నాయకులు శెట్టి మనోహర్ మాట్లాడుతూ... బీసీల అభ్యున్నతి, సామాజిక-రాజకీయ సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ కట్టుబడి ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం బీసీ వర్గాలపై చూపిస్తున్న వివక్షను నిరసిస్తూ, వారి హక్కులు మరియు అవకాశాల పరిరక్షణ కోసం ఈ సింహగర్జన వేదికగా గట్టి సందేశాన్ని అందించనున్నట్లు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పెత్తుల ఆనంద్ రెడ్డి, మర్రి శశాంక్ రెడ్డి, కుల్ల జంపాయ, ఇతర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.


ప్రభుత్వ ఉత్తర్వులను బేఖాతరు చేస్తూ.. అనుమతి లేకుండా తరగతుల నిర్వహణ

-శ్రీ చైతన్య స్కూల్ యజమాన్యం తీరుపై ఎన్ఎస్‌యూఐ, మీడియా నిలదీత.



బాలాపూర్ అక్టోబర్ 2 (విజన్ పక్షం): ప్రభుత్వ నిబంధనలను, విద్యాశాఖ ఉత్తర్వులను బొందపెడుతూ శ్రీ చైతన్య స్కూల్ యాజమాన్యం ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తోంది. బడంగ్‌పేట్ పరిధిలోని శ్రీ చైతన్య టెక్నో స్కూల్ ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా 10వ తరగతి నిర్వహిస్తుండటంపై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. గాంధీ జయంతి (అక్టోబర్ 2) సందర్భంగా పాఠశాలలకు సెలవు ప్రకటించాలని విద్యాశాఖ స్పష్టమైన ఉత్తర్వులు జారీ చేసినప్పటికీ, సదరు యాజమాన్యం ఆ ఉత్తర్వులను ఏమాత్రం లెక్కచేయకుండా విద్యార్థులకు పాఠాలు బోధిస్తోంది. ఈ విషయం తెలుసుకున్న ఎన్ఎస్ యుఐ ఆరాష్ట్ర ప్రధాన కార్యదర్శి దీక్షిత్ పాఠశాలకు చేరుకుని యాజమాన్యాన్ని నిలదీశారు. దీనిపై స్పందించాల్సిన పాఠశాల ప్రతినిధులు పొంతనలేని సమాధానాలు చెబుతూ ఎన్ఎస్‌యూఐ నాయకులపైనే ఎదురుతిరిగారు. ఈ క్రమంలో అక్కడికి చేరుకున్న మీడియా ప్రతినిధులు --- "అనుమతి లేకుండా 10వ తరగతి ఎలా నిర్వహిస్తారు?" అని ప్రశ్నించగా, "అనుమతి లేకపోయినా మేము నిర్వహిస్తాం" అంటూ పాఠశాల యజమాన్యం అత్యంత దురుసుగా సమాధానమివ్వడం గమనార్హం. ఒకచోట అనుమతి పొంది, వివిధ ప్రాంతాల్లో బ్రాంచీలు నిర్వహిస్తూ విద్యార్థుల, తల్లిదండ్రుల భవిష్యత్తుతో ఆడుకుంటున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్న ఇలాంటి సంస్థలపై విద్యాశాఖ అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని స్థానికులు, తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు. అక్రమంగా నడుస్తున్న శ్రీ చైతన్య విద్యాసంస్థపై విద్యాశాఖ తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

మహాత్మా గాంధీ కి ఘన నివాళులు



బాలాపూర్, 02అక్టోబర్ (విజన్ పక్షం): జాతిపిత మహాత్మా గాంధీ 157వ జయంతి సందర్భంగా బడంగ్పేట్ సర్కిల్ ఆఫీస్ వద్ద గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ డైరెక్టర్, జీహెచ్ఎంసీ 57వ డివిజన్ నాదర్గుల్ అధ్యక్షులు బోయపల్లి గోవర్ధన్ రెడ్డి గాంధీజీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించి, జయంతి వేడుకలను నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మహాత్మా గాంధీ దేశానికి చేసిన సేవలను, అహింసా సిద్ధాంతాన్ని, సత్యం మరియు శాంతి మార్గంలో ఆయన చూపిన బాటను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో రజక వైస్ చైర్మన్ బంగారు బాబు, నాదర్‌గుల్ 57వ డివిజన్ అధ్యక్షులు బోయపల్లి గోవర్ధన్ రెడ్డి, 61వ డివిజన్ అధ్యక్షులు బంగారు అశోక్, మాజీ కార్పొరేటర్ పెద్దబావి సుదర్శన్ రెడ్డి, రాళ్ల గూడెం శ్రీనివాస్ రెడ్డిమహేశ్వరం నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సుభాన్ యాదవ్, రంగారెడ్డి జిల్లా వైస్ ప్రెసిడెంట్ పుట్టగల జగన్, పెద్ద యాదవ్ కుమార్ గడ్డం చిన్న బావి సమరసింహారెడ్డి రామిడి చంద్రారెడ్డి భీమిడి చంద్రపాల్ రెడ్డి నవారు మల్లారెడ్డి దిండు శ్రీనివాస్ గౌడ్ కుమార్ గట్టు బాలకృష్ణ, పెత్తుల ఆనందరెడ్డి, పెద్ద బావి సుదర్శన్ రెడ్డి బాబు యాతం కుమార్ యాదవ్, రామిడి దిలీపురెడ్డి వంశీ, మనోహర్, తదితరులు పాల్గొన్నారు.

కుత్బుల్లాపూర్‌లో జర్నలిస్టుల నిరసన

– క్యాష్ లెస్ హెల్త్ కార్డులు అమలు చేయాలని డిమాండ్

తమ సమస్యలను పట్టించుకోవాలని ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు పోస్ట్ కార్డ్ లతో నిరసన తెలిపిన జర్నలిస్టులు



కుత్బుల్లాపూర్,అక్టోబర్02(విజన్ పక్షం దినపత్రిక): జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ, టియుడబ్ల్యూజే (ఖఔజీ) హెచ్-143 యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు శుక్రవారం పెద్దయెత్తున నిరసన కార్యక్రమం నిర్వహించారు. షాపూర్ నగర్‌లోని మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి అనంతరం వినతి పత్రం సమర్పించారు.నిరసన ప్రదర్శనలో భాగంగా షాపూర్ నగర్‌లోని ప్రధాన పోస్ట్ ఆఫీస్ కార్యాలయం వద్ద పోస్ట్ కార్డుల ద్వారా ప్రభుత్వానికి తమ డిమాండ్లను ఉత్తరాలపై రాసి తపాలా పెట్టెలో వేసి నిరసనను తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఐజేయు (xజీఖ) రాష్ట్ర సభ్యులు రంగు వెంకటేష్ గౌడ్,యూనియన్ జిల్లా అధ్యక్షులు కోల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు కావస్తున్నా ఇప్పటివరకు జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. జర్నలిస్టులకు ప్రభుత్వ ఉద్యోగులతో పాటు సమానంగా క్యాష్‌లెస్ హెల్త్ కార్డులను వర్తింపజేయాలని గట్టిగా డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు శివాజీ,కుత్బుల్లాపూర్ టియుడబ్ల్యూజే హెచ్-143 అధ్యక్షులు సుగ్రీవుడు ముదిరాజ్,ప్రధాన కార్యదర్శి మాధవ రెడ్డి,కోశాధికారి ఎర్రోల్ల బాబు,(టెంజు) అధ్యక్షులు ఎర్రోల్ల కృష్ణ, కుత్బుల్లాపూర్ ఉపాధ్యక్షులు బాస్సువాడ వెంకటేష్,జుట్టు సాయిలు,



కార్యదర్శులు నక్కా ప్రసాద్, యేర్రం శ్రీనివాస్ గుప్తా, జుట్టు యాకుబ్,పల్నాటి శివకుమార్,పాండురంగం, సభ్యులు శ్రీరామ రాజు,శివకుమార్, సూర్యచంద్ర,ప్రసాద్, మహేష్,మణి ప్రసాద్, కామేష్ తదితర జర్నలిస్టు పాల్గొన్నారు.

ఎల్లమ్మ - పోచమ్మ ఆలయంలో పూజలు చేసిన ఎమ్మెల్యే వివేకానంద్



గాజులరామారం,అక్టోబర్02(విజన్ పక్షం దినపత్రిక): గాజుల రామారం లెనిన్ నగర్ లోని ఎల్లమ్మ – పోచమ్మ దేవాలయంలో నిర్వహించిన మండల పూజా కార్యక్రమంలో ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ పాల్గొని అమ్మవార్లకు ప్రత్యేక పూజలు చేశారు. గ్రామదేవతల చల్లని కారుణాకటాక్షాలు అందరిపైనా ఉండాలని కోరారు.దేవతా మూర్తుల చల్లని దీవెనలతో ప్రజలు మెలగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు ఆదినారాయణ,నారాయణ్ రెడ్డి,గట్టయ్య యాదవ్, సత్యనారాయణ,రాజు, సురేష్,యాదగిరి,సతీష్, నవీన్ రెడ్డి,సంతోష్, శ్రీను, సుమన్, మల్లారెడ్డి, కాలనీ వాసులు తారాసింగ్, రాజారెడ్డి,రాం రెడ్డి,డివిజన్ అధ్యక్షులు విజయ్ రాంరెడ్డి, సీనియర్ నాయకులు తెలంగాణ సాయి, సుంకరి చందు,బోయిని మహేష్, చందు,ప్రసాద్, శివా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

అహింసా, శాంతి మార్గంలో నడవడమే గాంధీకి నిజమైన నివాళి

సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమామహేష్



కుత్బుల్లాపూర్, అక్టోబర్02(విజన్ పక్షం దినపత్రిక): మహాత్మా గాంధీ 157వ జయంతిని పురస్కరించుకుని సిపిఐ ఆధ్వర్యంలో జగద్గిరిగుట్టలోని మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమామహేష్,సీనియర్ నాయకులు ఏసురత్నం మాట్లాడుతూ...స్వతంత్ర ఉద్యమంలో శాంతి,అహింస ను ఆయుధాలుగా ఎంచుకొని స్వాతంత్రాన్ని పొందడంలో ప్రముఖ పాత్ర వహించిన జాతిపిత మహాత్మా గాంధీ అన్నారు. దేశంలో మత హింస జరగకుండా లౌకికవాదాన్ని కాపాడుకోవడానికి తన ప్రాణాన్ని సైతం లెక్కచేయకుండా ఆమరణ నిరాహార దీక్ష చేసి మత ఘర్షణలు జరగకుండా దేశంలో శాంతి సౌభ్రాతత్వాన్ని నెలకొల్పేందుకు కృషి చేసారు.అన్ని మతాల వారు కలిసి మెలిసి జీవించడం మతతత్వాన్ని కోరుకున్న కోరుకున్న ఆర్ఎస్ఎస్ కు మింగుడు పడకపోవడం వల్లే హిందూ మహాసభ పేరుతో గాడ్సే ద్వారా హత్య చేయించారని ఒకవేళ మహత్మ గాంధీ బతికి ఉంటే ఈ దేశంలో మత రాజకీయాలకు, మత విద్వేషాలకు చోటు ఉండేది కాదని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి హరినాథ్ రావు, రాములు ప్రజానాట్యమండలి అధ్యక్షులు బాబు, యువజన సంఘం అధ్యక్షుడు ప్రవీణ్, కార్యదర్శి కీర్తి, సిపిఐ నాయకులు సహదేవ్ రెడ్డి,కృష్ణ, వెంకటేష్, నారాయణ,ఇమామ్, వినయ్,బీరప్ప, కొమురయ్య, మల్లేష్, సామెల్,లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

తల్లారంలో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన సర్పంచ్ లక్ష్మీప్రసన్న శేఖర్



చేవెళ్ళ, అక్టోబర్ 02(విజన్ పక్షం): మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకుని తల్లారం గ్రామంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ లక్ష్మీప్రసన్న శేఖర్ ఆధ్వర్యంలో గ్రామ ప్రముఖులు, ప్రజాప్రతినిధులు స్థానిక గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ లక్ష్మీ ప్రసన్న శేఖర్ మాట్లాడుతూ, జాతిపిత మహాత్మా గాంధీ చూపిన సత్యం, అహింస, శాంతి మార్గాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని, గ్రామాల అభివృద్ధే దేశ ప్రగతికి మూలమని నమ్మిన మహనీయుడు గాంధీజీ అని, ఆయన ఆశయాలకు అనుగుణంగా గ్రామ సమగ్రాభివృద్ధికి, స్వచ్ఛతకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు బొబ్బిలి కుమార్,ఖానపురం మాణిక్యం, బ్యాగరి సుదర్శన్, గ్రామపంచాయతీ సెక్రెటరీ రోషన్, ఉప సర్పంచ్ నవాజ్, వార్డ్ మెంబర్లు, మహిళా సంఘాలు, అంగన్‌వాడీ టీచర్లు, గ్రామ పెద్దలు మరియు యువత పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొని బాపూజీకి శ్రద్ధాంజలి ఘటించారు.

చేవెళ్ల పురపాలక పరిధిలోని 12వ వార్డు హౌసింగ్ బోర్డ్ కాలనీలో సి సి రోడ్డు ప్రారంభోత్సవం

రూ.55 లక్షల వ్యయంతో నిర్మించిన సీసీ రోడ్డును ప్రారంభించిన చేవెళ్ల శాసనసభ్యులు శ్రీ కాలే యాదయ్య

చేవెళ్ల మున్సిపల్ చైర్ పర్సన్ దేవర సమత వెంకట్ రెడ్డి



చేవెళ్ల, అక్టోబర్, 02 (విజన్ పక్షం): చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలోని 12వ వార్డు హౌసింగ్ బోర్డ్ కాలనీలో రూ.55 లక్షల వ్యయంతో సీసీ రోడ్డును ప్రారంభించిన చేవెళ్ల శాసనసభ్యులు శ్రీ కాలే యాదయ్య, చేవెళ్ల మున్సిపల్ చైర్ పర్సన్ దేవర సమత వెంకట్ రెడ్డి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీ కాలే యాదయ్య గారు మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రాష్ట్రంలోని పట్టణాలు, గ్రామాల సమగ్ర అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించేందుకు ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు,చేవెళ్ల నియోజకవర్గ అభివృద్ధికి ప్రభుత్వం నుంచి నిధులు తీసుకువచ్చి రోడ్లు, డ్రైనేజీలు, తాగునీరు తదితర మౌలిక వసతులను మెరుగుపరుస్తున్నామని అన్నారు. ప్రజల అవసరాలను గుర్తించి ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ కాసుల రాము గౌడ్,చేవెళ్ల మాజీ సర్పంచ్ ప్రస్తుత కౌన్సిలర్ బండారి శైలజ ఆగిరెడ్డి,స్థానిక కౌన్సిలర్ అత్తెల్లి మనిషా అనంతరెడ్డి, కౌన్సిలర్లు, మార్కెట్ కమిటీ చైర్మన్,మండల పార్టీ అధ్యక్షులు, మున్సిపల్ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కోఆప్షన్ సభ్యులు, మాజీ సర్పంచులు, ఉప సర్పంచులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, పాల్గొన్నారు.

గాంధీజీ చూపిన సత్యం, అహింస మార్గమే నేటి సమాజానికి ఆదర్శం

ప్రజాసేవలో నిజాయితీ, పారదర్శకత, బాధ్యతకు ప్రాధాన్యత ఇవ్వాలి

జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి

రంగారెడ్డి జిల్లా, అక్టోబర్ 02 (విజన్ పక్షం): జాతిపిత మహాత్మా గాంధీజీ చూపిన సత్యం, అహింస, శాంతి, సత్యాగ్రహ మార్గాలు నేటి సమాజానికి కూడా ఎంతో ఆచరణీయమైనవని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి అన్నారు. మహాత్మా గాంధీజీ జయంతిని పురస్కరించుకొని శుక్రవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో గాంధీజీ చిత్రపటానికి కలెక్టర్ పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, భారత స్వాతంత్ర్య ఉద్యమంలో గాంధీజీ కీలక పాత్ర పోషించారని తెలిపారు. హింసకు తావులేకుండా సత్యం, అహింస, సత్యాగ్రహం వంటి నైతిక విలువలతో ప్రజలను ఏకతాటిపైకి తీసుకువచ్చి స్వాతంత్ర్య పోరాటానికి నాయకత్వం వహించారని పేర్కొన్నారు.

ప్రజాసేవలో పారదర్శకతే కీలకం

గాంధీజీ జీవితం ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయమని కలెక్టర్ అన్నారు. సత్యనిష్ఠ, నిరాడంబర జీవనం, క్రమశిక్షణ, దేశభక్తి, సేవాభావం వంటి విలువలను ఆయన ఆచరించి చూపారని తెలిపారు. ప్రజాసేవలో ఉన్న అధికారులు, సిబ్బంది గాంధీజీ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని ప్రజలకు పారదర్శకంగా, జవాబుదారీతనంతో సేవలు అందించాలని సూచించారు. ప్రజల సమస్యలను సానుభూతితో విని, నిబంధనల మేరకు వేగంగా పరిష్కరించడం ద్వారా ప్రభుత్వంపై ప్రజల విశ్వాసాన్ని మరింత పెంచవచ్చని అన్నారు.

శాంతి, సామరస్యంతోనే బలమైన సమాజం

కుల, మత, ప్రాంతీయ భేదాలకు అతీతంగా ప్రజలందరూ ఐక్యతతో ముందుకు సాగాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. పరస్పర గౌరవం, సహకారం, మానవతా విలువలు, సామాజిక బాధ్యతను పెంపొందించుకోవాలని సూచించారు. గాంధీజీ కలలు కన్న స్వచ్ఛమైన భారతదేశ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని అన్నారు. పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత, ఆరోగ్య పరిరక్షణ, పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.

భావితరాలకు గాంధీజీ ఆశయాలను అందించాలి

విద్యార్థులు, యువత గాంధీజీ సిద్ధాంతాలను స్ఫూర్తిగా తీసుకొని దేశ అభివృద్ధి, సమాజ సంక్షేమంలో తమ వంతు పాత్ర పోషించాలని కలెక్టర్ కోరారు. నిజాయితీ, కర్తవ్యనిబద్ధత, సేవాభావం, సామాజిక బాధ్యతలను జీవితంలో ఆచరించినప్పుడే గాంధీజీ కలలు కన్న సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ శాఖ అధికారులు, సిబ్బంది, ఇతర అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గాంధీజీ ఆశయాలే ప్రజాసేవకు మార్గదర్శకం

గాంధీ జయంతి సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుల ఘన నివాళి



మొయినాబాద్, అక్టోబర్ 2 (విజన్ పక్షం): రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలో జాతిపిత మహాత్మా గాంధీజీ జయంతిని తెలంగాణ ఉద్యమకారులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించి, ఆయన జయంతి సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారులు మాట్లాడుతూ గాంధీజీ చూపిన సత్యం, అహింస, శాంతి, న్యాయం మార్గాలు నేటి సమాజానికి కూడా ఎంతో అవసరమని పేర్కొన్నారు. ప్రజాస్వామ్య విలువలను కాపాడుతూ ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రతి ఒక్కరూ బాధ్యతతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రజల హక్కుల కోసం జరిగిన తెలంగాణ ఉద్యమ స్ఫూర్తితో ప్రజాసేవ, సామాజిక న్యాయం, పారదర్శకత, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయడం తమ బాధ్యతగా భావిస్తున్నామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల జిల్లా ఉపాధ్యక్షులు కుమ్మరి రమేష్, మండల అధ్యక్షులు న్యాలాటి మహిపాల్, అవినాష్, మొట్టము నర్సింహులు, పెండ్యాల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

గాంధీజీ ఆశయాలే నేటి సమాజానికి మార్గదర్శకం



మొయినాబాద్, అక్టోబర్ 2 (విజన్ పక్షం): మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని ఎన్కెపల్లి గ్రామంలో గాంధీ జయంతి సందర్భంగా మహాత్మా గాంధీజీ చిత్రపటానికి గ్రామస్తులు, మాజీ ప్రజా ప్రతినిధులు, వార్డు కౌన్సిలర్లు ప్రభాకర్ యాదవ్, మహేష్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గాంధీజీ చూపిన సత్యం, అహింస, శాంతి, స్వచ్ఛత మార్గాలను ప్రతి ఒక్కరూ ఆచరించాలని పిలుపునిచ్చారు. సమాజంలో ఐక్యతను పెంపొందిస్తూ గ్రామాభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని కోరారు. గాంధీజీ ఆశయాలను యువత ముందుకు తీసుకెళ్లి, పరిశుభ్రమైన మరియు శాంతియుత సమాజ నిర్మాణానికి కృషి చేయాలని ఈ సందర్భంగా నాయకులు సూచించారు.

తూర్పు కనుమలను కాపాడండి



తూర్పు కనుమలు ఉత్తరాంధ్ర జీవనాడి. ప్రస్తుతం ఈ కనుమలు ప్రమాదం అంచున ఉన్నాయి. అడవులను నరకడం వల్ల ఉష్ణోగ్రతలు గణనీయంగా పెరిగాయి. దీంతో ఉత్తరాంధ్రకు నీటిని అందించే అనేక వాగులు... తూర్పు కనుమలు ఉత్తరాంధ్ర జీవనాడి. ప్రస్తుతం ఈ కనుమలు ప్రమాదం అంచున ఉన్నాయి. అడవులను నరకడం వల్ల ఉష్ణోగ్రతలు గణనీయంగా పెరిగాయి. దీంతో ఉత్తరాంధ్రకు నీటిని అందించే అనేక వాగులు, వంకలు ఎండిపోయే ప్రమాదం ముంచుకొస్తోంది. దీనిని అరికట్టేందుకు ప్రభుత్వం నడుం బిగించాలి. ఈ వాగు వంకల పరీవాహక ప్రాంతంలో చెట్లు లేకపోవడంతో వన్య మృగాలు, పలు జాతుల పక్షులు అంతరించిపోయాయి. గిరిజనులకు కూడా అడవి నుంచి వచ్చే ఫలసాయం తగ్గిపోయింది. కేవలం చింత, పనస వంటి అటవీ ఫలసాయం మాత్రమే ప్రస్తుతం గిరిజనులకు లభిస్తోంది. వీరికి ఆదాయం లేకపోవడంతో మనుగడ సమస్య ఏర్పడింది. వీరు ఇప్పుడు మైదానాలకు వలసపోతున్నారు. ఈ పరిస్థితిని తప్పించేందుకు ప్రభుత్వం ఒక సమగ్రమైన ప్రణాళికను రూపొందించాలి. ఉత్తరాంధ్రకు రాబోయే నీటి కొరతను తప్పించాలంటే ఆ వాగు వంకల ప్రవాహాల వెంట మనం అడవులను సృష్టించాలి. విస్తృతంగా పండ్ల మొక్కలను నాటాలి. స్థానికంగా ఉండే మొక్కలతో అడవులను పెంచడం వల్ల పర్యావరణ సమతుల్యతను కాపాడినవాళ్లం అవుతాము. కాఫీ ప్లాంటేషన్లకు నీడ కోసం వాడుతున్న సిల్వర్, ఓక్ వంటి విదేశీ జాతుల మొక్కల పెంపకాన్ని తగ్గిస్తే మంచిది. స్థానికంగా పెరిగే తెల్ల మద్ది, నల్ల మద్ది, మామిడి, జామ, ఉసిరి, చింత వంటి మొక్కల ద్వారా అడవులు పెంచి కాఫీ, మిరియాల వనాలను వృద్ధి చేయాలి. తద్వారా గిరిజనులకు ఉపాధి లభిస్తుంది. జంతువులకు, పక్షులకు ఆహారమూ లభిస్తుంది. తూర్పు మన్యంలో నిమ్మ జాతి మొక్కలు విరివిగా పెరుగుతాయి. కాబట్టి నిమ్మ, నారింజ, బత్తాయి, కమల, పంపర పనస వంటి మొక్కలను పెంచాలి. మన్యంలో పండే రాజ్మా చిరుధాన్యాలు వంటి ఉత్పత్తులను కూడా విలువ ఆధారిత ఉత్పత్తులుగా మార్చవచ్చు. మిరియాలు, కాఫీ, పసుపు, పనస ఆధారంగా మనం విలువ జోడించే సముదాయాలను రూపొందించటం వల్ల వేలాది మంది గిరిజనులకు ఉపాధి లభిస్తుంది. ఈ మన్యంలో పనస ఎక్కువగా పండేందుకు అనుకూలమైన వాతావరణం ఉంటుంది. అయితే పనస తక్కువగా పండే రాష్ట్రాల్లో పనస విలువ ఆధారిత ఉత్పత్తుల మీద ఎక్కువ ప్రయోగాలు జరుగుతున్నాయి. కానీ విస్తృతంగా పనస పండే తూర్పు మన్యంలో ఈ సౌకర్యాలు గానీ, శిక్షణ గానీ లేదు! స్థానికంగా లభించే వెదురు, కలపతో వస్తువులు, బొమ్మలు తయారు చేయడం గిరిజనులకు నేర్పించాలి. ఇది వారికి ఆదాయాన్ని ఇస్తుంది. పండిన పంటకు విలువ జోడించడం మీద కూడా వారికి శిక్షణనివ్వాలి. వారు తరతరాలుగా ఆచరిస్తున్న కళలను ప్రభుత్వం పునరుద్ధరించాలి. ఇలా పర్యావరణంపై దృష్టి పెట్టడం ద్వారా నాలుగైదు సంవత్సరాల్లోనే తూర్పు మన్యాన్ని దట్టమైన అడవిగా, వర్షాన్ని గ్రహించే మంచి వనాలుగా మార్చవచ్చు. గిరిజనులున్న భూముల్లో అడవులతో పాటు వ్యవసాయ పర్యాటకాన్ని రూపొందించవచ్చు. ఇప్పటికే ఉన్న పర్యాటకానికి ఈ వ్యవసాయ పర్యాటకం ఊతం ఇస్తుంది. కొత్తగా ఉపాధి అవకాశాలు సృష్టించడానికీ వీలు కలుగుతుంది.

ప్రభుత్వ ఉత్తర్వులను బేఖాతరు చేస్తూ.. అనుమతి లేకుండా తరగతుల నిర్వహణ:

-శ్రీ చైతన్య స్కూల్ యజమాన్యం తీరుపై ఎన్ఎస్‌యూఐ, మీడియా నిలదీత.



బాలాపూర్ అక్టోబర్ 2 (విజన్ పక్షం): ప్రభుత్వ నిబంధనలను, విద్యాశాఖ ఉత్తర్వులను బొందపెడుతూ శ్రీ చైతన్య స్కూల్ యాజమాన్యం ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తోంది. బడంగ్‌పేట్ పరిధిలోని శ్రీ చైతన్య టెక్నో స్కూల్ ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా 10వ తరగతి నిర్వహిస్తుండటంపై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. గాంధీ జయంతి (అక్టోబర్ 2) సందర్భంగా పాఠశాలలకు సెలవు ప్రకటించాలని విద్యాశాఖ స్పష్టమైన ఉత్తర్వులు జారీ చేసినప్పటికీ, సదరు యాజమాన్యం ఆ ఉత్తర్వులను ఏమాత్రం లెక్కచేయకుండా విద్యార్థులకు పాఠాలు బోధిస్తోంది. ఈ విషయం తెలుసుకున్న ఎన్ఎస్ యుఐ ఆరాష్ట్ర ప్రధాన కార్యదర్శి దీక్షిత్ పాఠశాలకు చేరుకుని యాజమాన్యాన్ని నిలదీశారు. దీనిపై స్పందించాల్సిన పాఠశాల ప్రతినిధులు పొంతనలేని సమాధానాలు చెబుతూ ఎన్ఎస్‌యూఐ నాయకులపైనే ఎదురుతిరిగారు. ఈ క్రమంలో అక్కడికి చేరుకున్న మీడియా ప్రతినిధులు --- “అనుమతి లేకుండా 10వ తరగతి ఎలా నిర్వహిస్తారు?” అని ప్రశ్నించగా, “అనుమతి లేకపోయినా మేము నిర్వహిస్తాం” అంటూ పాఠశాల యజమాన్యం అత్యంత దురుసుగా సమాధానమివ్వడం గమనార్హం. ఒకచోట అనుమతి పొంది, వివిధ ప్రాంతాల్లో బ్రాంచీలు నిర్వహిస్తూ విద్యార్థుల, తల్లిదండ్రుల భవిష్యత్తుతో ఆడుకుంటున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్న ఇలాంటి సంస్థలపై విద్యాశాఖ అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని స్థానికులు, తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు. అక్రమంగా నడుస్తున్న శ్రీ చైతన్య విద్యాసంస్థపై విద్యాశాఖ తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.


సత్యం, అహింసలే మహాత్మా గాంధీ మార్గం


-ఏఐసీసీ విచార్ విభాగ్ కోఆర్డినేటర్ బోయపల్లి రాఘవేందర్ రెడ్డి.

బాలాపూర్ అక్టోబర్ 2 (విజన్ పక్షం): అహింసను ఆయుధంగా, సత్యాన్ని మార్గంగా చేసుకుని కోట్లాది భారతీయుల్లో స్వాతంత్ర్య స్ఫూర్తిని రగిలించిన జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా నాదర్‌గుల్ డివిజన్ (57) లో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐసీసీ విచార్ విభాగ్ కోఆర్డినేటర్ బోయపల్లి రాఘవేందర్ రెడ్డి గాంధీజీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ.. సత్యం, అహింస, సహనం, మానవత్వం మరియు సామాజిక బాధ్యత వంటి మహోన్నత విలువలను స్వయంగా ఆచరించి ప్రపంచానికి చాటిచెప్పిన గాంధీజీ జీవితం యావత్ మానవాళికి నిత్య స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఆయన చూపిన సత్యం, అహింస మార్గంలో ప్రతి ఒక్కరూ పయనిస్తూ సమాజంలో శాంతి, ఐక్యత, మానవతా విలువలను మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. మహాత్మా గాంధీ ఆశయాలే మనందరికీ మార్గదర్శకమని, ఆయన అడుగుజాడల్లో నడవడమే మనం ఆ మహనీయునికి ఇచ్చే నిజమైన నివాళి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కిడ్నీలు ప్రమాదంలో ఉంటే కంటిలో కనిపించే సీక్రెట్ లక్షణాలు ఇవే!









మానవ శరీరంలో కిడ్నీలు కీలక పాత్ర పోషిస్తాయి. శరీరంలోని విషాన్ని బయటకు పంపిచడంలో ప్రధాన పాత్ర వహిస్తాయి. అందుకే కిడ్నీల ఆరోగ్యం విషయంలో చాలా జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తారు ఆరోగ్య నిపుణులు. అయితే ఇప్పుడున్న జీవన శైలీ, తీసుకుంటున్న ఆహారం కారణంగా చాలా మంది కిడ్నీ ఫెయిల్యూర్ వంటి చాలా సమస్యలను ఎదుర్కొంటున్నారు. అయితే కిడ్నీలు ప్రమాదంలో ఉంటే కళ్లలో పలు లక్షణాలు కనిపిస్తాయంట. అవి ఏవో ఇప్పుడు చూద్దాం.

ఉబ్బిన కళ్లు : కళ్లు ఉబ్బడం అనేది కొన్నిసార్లు సహజం. అయితే కంటి నిండా నిద్రపోయినా, కళ్లు ఉబ్బినట్లు అనిపిస్తే.. రోజుల తరబడి ఇలానే జరిగితే కాస్త జాగ్రత్తపడాలి అంటున్నారు ఆరోగ్య నిపుణులు. ఎందుకంటే. కొన్ని సార్లు మూత్రపిండాలు దెబ్బతింటే కూడా కళ్లు ఉబ్బినట్లు కనిపిస్తాయంట. దీనిని ప్రోటీన్యూరియా అంటారంట. అందుకే ఈ విషయంలో కాస్త జాగ్రత్త అవసరం.

అస్పష్టమైన కంటి చూపు : మూత్రపిండాలు ప్రమాదంలో ఉంటే కంటి చూపు అస్పష్టంగా కనిపిస్తుందంట. ఎందుకంటే? అధిక రక్తపోటు, మధుమేహం సమస్యలు ఉన్నవారిలో అవి వారి కంటిలోని రక్తనాళాలను కూడా ప్రభావితం చేయడం వలన దృష్టిలో మార్పు వస్తుంది. ఇది మూత్రపిండాలపై కూడా ప్రభావం చూపిస్తుందంట.

కళ్లు పొడిబారడం : కళ్లు పొడిబారడం కొన్ని సమయంలో సహజం. కానీ తరచుగా కళ్లు పొడిబారడం, కంటిలో దురద వంటి సమస్యలు తలెత్తే జాగ్రత్తపడాలని చెప్తున్నారు వైద్యనిపుణులు. ఎందుకంటే మూత్రపిండాల సమస్యతో బాధపడే వారిలో కూడా ఈ సమస్య ఉంటుందంట.

కళ్లు ఎక్కువగా ఎరుపు రంగులోకి మారడం : కళ్లకు ఏదైనా గాయం అయినప్పుడు లేదా, దుమ్ము ధూళి పడినప్పుడు మాత్రమే కళ్లు ఎరుపు రంగులోకి మారుతాయి. కానీ మీ కళ్లు ఎప్పుడూ ఎరుపు రంగులో ఉంటే మాత్రం తప్పకుండా ఆరోగ్యం విషయంలో జాగ్రత్త వహించాలంట. కళ్లు ఎరుపు రంగులోకి మారడం మూత్రపిండాల వ్యాధికి ప్రధాన కారణం అంటున్నారు నిపుణులు. కిడ్నీ సమస్య ఉన్నవారు రంగులను చూడటంలో కొన్ని సమస్యలు తలెత్తుతాయంటున్నారు ఆరోగ్య నిపుణులు.మూత్రపిండాల సమస్యలు ఉన్న కొంతమందికి కొన్ని రంగులను, ముఖ్యంగా నీలం , పసుపు రంగులను వేరు చేయడం కష్టంగా అనిపించవచ్చు. ఇది ఆప్టిక్ నరాల దెబ్బతినడం లేదా దీర్ఘకాలిక అనారోగ్యం కారణంగా రెటీనాలో మార్పుల వల్ల వస్తుందంట. కిడ్నీ సమస్య ఉన్నవారు రంగులను చూడటంలో కొన్ని సమస్యలు తలెత్తుతాయంటున్నారు ఆరోగ్య నిపుణులు.మూత్రపిండాల సమస్యలు ఉన్న కొంతమందికి కొన్ని రంగులను, ముఖ్యంగా నీలం , పసుపు రంగులను వేరు చేయడం కష్టంగా అనిపించవచ్చు. ఇది ఆప్టిక్ నరాల దెబ్బతినడం లేదా దీర్ఘకాలిక అనారోగ్యం కారణంగా రెటీనాలో మార్పుల వల్ల వస్తుందంట.

వర్షాకాలంలో వచ్చే వ్యాధులివే.. జాగ్రత్త లేకపోతే కష్టమే!









వర్షాకాలం వచ్చిందంటే చాలా వ్యాధులు దండయాత్ర మొదలు పెడుతాయి. వాతావరణంలో మార్పులు, అధిక తేమ వలన అనేక అనారోగ్య సమస్యలు వస్తుంటాయి. మరీ ముఖ్యంగా ఈ సీజన్‌లో అంటువ్యాధులు ఎక్కువగా వ్యాప్తి చెందుతాయి. మనం తీసుకునే ఆహారం, నీరు ద్వారా వైరస్ సంక్రమించే అవకాశం ఎక్కువగా ఉంటుంది. అందుకే వర్షాకాలంలో ఆరోగ్యం పట్ల చాలా జాగ్రత్తగా ఉండాలని చెప్తుంటారు వైద్య నిపుణులు.ముఖ్యంగా ఈ సీజన్‌లో టైఫాయిడ్ వంటి విష జ్వరాలు ఎక్కువగా వస్తాయి. కాగా ఈ వర్షకాలంలో వచ్చే కొన్ని వ్యాధుల గురించి తెలుసుకుందాం.

టైఫాయిడ్ వర్షకాలంలో టైఫాయిడ్ ఫీవర్ అనేది ఎక్కువగా వస్తుంది. ఎందుకంటే ఈ సీజన్‌లో కలుషితమైన నీరు, సాల్మొనెల్ల టైఫీ బ్యాక్టీరియా వలన ఈ విష జ్వరం వస్తుంది. కలుషితమైన ఆహారం, కలుషితమైన నీరు ద్వారా ఈ బ్యాక్టీరియా అనేది వేగంగా వ్యాపిస్తుందంట. టైఫాయిడ్ వస్తే విపరీతమైన జ్వరం, తలనొప్పి వంటి సమస్యలు వస్తాయి.కొన్ని సార్లు ఇది ప్రాణానికి కూడా ముప్పు తీసుకొస్తుంది. అందుకే ఈ సీజన్‌లో ఆరోగ్యం పట్ల అస్సలే ఆశ్రద్ధ చేయకూడదంట.

కలరా , విరేచనాలు : కలరా వ్యాధి అనేది కలుషితమైన నీరు, అపరిశుభ్రమైన ప్రదేశాల వలన త్వరగా వ్యాప్తిచెందుతుంది. ముఖ్యంగా వర్షకాలంలో చాలా మంది దీని బారినపడుతుంటారు. అందుకే కలరా, విరేచనాల విషయంలో పలు జాగ్రత్తలు తీసుకోవాలని చెబుతుంటారు ఆరోగ్య నిపుణులు.

లెప్టోస్పిరోసిస్ :ఈ బాక్టీరియల్ ఇన్ఫెక్షన్, ముఖ్యంగా ఎలుకల మూత్రం ద్వారా కలుషితమైన నీటి ద్వారా వ్యాపిస్తుంది. భారీ వర్షపాతం, నీరు నిలిచిపోవడంతో బ్యాక్టీరియా ఫామై ఈ వ్యాధి వ్యాపిస్తుంటుంది. దీని వలన జ్వరం, విరేచనాలు వంటి సమస్యలు వస్తుంటాయి.

డెంగ్యూ, మలేరియా :వర్షకాలంలో వచ్చే అంటు వ్యాధుల్లో డెంగ్యూ, మలేరియా కూడా ఒకటి. ఇవి నీరు నిలిచి ఉండటం, అపరిశుభ్రమైన వాతావరణం, దోమలు, కలుషిత ఆహారం తినడం వలన వస్తాయి. చాలా వరకు వర్షకాలం ప్రారంభైన కొన్ని రోజుల్లోనే ఈ కేసులు విపరీతంగా పెరిగిపోతుంటాయి. దీని లక్షణాలు చూస్తే మొదట చలి జ్వరంతో చిన్నగా మొదలై, తీవ్రంగా జ్వరం వస్తుంటుంది. తలనొప్పి, బలహీనత, అలసట ఏర్పడుతాయి.

చికున్‌గున్యా :వర్షకాలంలో వచ్చే వ్యాధుల్లో చికున్ గున్యా ఒకటి. ఇది అపరిశుభ్రత వాతావరణం, కలుషిత ఆహారం వలన వస్తుంది. ఈ వ్యాధి వచ్చిన వారిలో కాళ్లు ఉబ్బడం, కాళ్ల నొప్పులు, విపరీతమైన జ్వరం వంటి లక్షణాలు కనిపిస్తాయి. అంతే కాకుండా ఇది దోమ ద్వారా వ్యాపిస్తుంది. కొన్ని సార్లు ఈ వ్యాధి వచ్చిన వారు దీర్ఘకాలికంగా కూడా ఈ సమస్యలు ఎదర్కొనే అవకాశం ఉంటుందంట.

ప్రపంచంలో రాత్రి లేని దేశం ఒకటి ఉందని మీకు తెలుసా?

ఆ దేశ అందాలు చూడానికి రెండు కళ్ళు చాలవు సుమా..

పగలు రాత్రి కలిస్తే రోజు. ప్రపంచంలోని ప్రతి దేశంలో సూర్యోదయం, సూర్యాస్తమం జరుగుతోంది. ప్రజలు రోజులో పగలు తమ పనులు విధులను నిర్వహించి.. రాత్రి సమయంలో విశ్రాంతి తీసుకుంటారు. అయితే ప్రపంచంలో రాత్రి లేని ఒకటి ఉందని మీకు తెలుసా.. ఆ దేశంలో సూర్యుడు కేవలం 40 నిమిషాలు మాత్రమే అస్తమిస్తాడు. మిగిలిన సమయంలో వెలుతురు ఉంటుంది. ఈ దేశం గురించి మరికొన్ని ఆసక్తికరమైన విషయాలు ఏమిటంటే.. పగలు రాత్రి కలిస్తే రోజు. ప్రపంచంలోని ప్రతి దేశంలో సూర్యోదయం, సూర్యాస్తమం జరుగుతోంది. ప్రజలు రోజులో పగలు తమ పనులు విధులను నిర్వహించి.. రాత్రి సమయంలో విశ్రాంతి తీసుకుంటారు. అయితే ప్రపంచంలో రాత్రి లేని ఒకటి ఉందని మీకు తెలుసా.. ఆ దేశంలో సూర్యుడు కేవలం 40 నిమిషాలు మాత్రమే అస్తమిస్తాడు. మిగిలిన సమయంలో వెలుతురు ఉంటుంది. ఈ దేశం గురించి మరికొన్ని ఆసక్తికరమైన విషయాలు ఏమిటంటే.. ప్రపంచంలో చాలా ప్రదేశాలు రహస్యాలతో నిండి ఉన్నాయి. వాటి గురించి చాలా తక్కువ మందికి మాత్రమే తెలుసు. ప్రపంచంలో వాటి ప్రత్యేకతలకు ప్రసిద్ధి చెందిన అనేక దేశాలు కూడా ఉన్నాయి. వాటిని చూడటానికి , వాటి గురించి తెలుసుకోవడానికి ప్రజలు దూర ప్రాంతాల నుంచి వస్తారు. రాత్రి లేని దేశం ఉందని మీకు తెలుసా. ప్రజలు సౌకర్యవంతమైన జీవితాన్ని గడిపే ఇతర దేశాలలో ఒకటి నార్వే. ఈ దేశంలో రాత్రి ఉండదు. ఇక్కడ సూర్యుడు 40 నిమిషాలు మాత్రమే అస్తమిస్తాడు. మిగిలిన సమయంలో వెలుతురు ఉంటుంది. ఈ ప్రదేశం గురించి మరికొన్ని ఆసక్తికరమైన విషయాలను ఈ రోజు తెలుసుకుందాం. 40 నిమిషాలు మాత్రమే అస్తమించే సూర్యుడు నార్వే యూరోపియన్ ఖండానికి ఉత్తరాన ఉంది. ఇది ఉత్తర ధ్రువానికి చాలా దగ్గరగా ఉంది. ఈ కారణంగా ఇక్కడ చాలా చల్లగా ఉంటుంది. ఈ దేశంలో సూర్యుడు 76 రోజులు అస్తమించడు. దాదాపు రెండున్నర నెలలు, ఇక్కడ రాత్రి 40 నిమిషాలు మాత్రమే ఉంటుంది. ఇక్కడ సూర్యుడు అర్ధరాత్రి 12:40 నుంచి 1:30 గంటల మధ్య దాదాపు 40 నిమిషాలు అస్తమిస్తాడు. అందుకే నార్వేని అర్ధరాత్రి సూర్యుని భూమి అని పిలుస్తారు అని పిలుస్తారు. ప్రజలు పండుగ జరుపుకుంటారు నార్వే ప్రజలు మిడ్‌నైట్ సన్‌ను పండుగగా జరుపుకుంటారు. అర్ధరాత్రి బీచ్‌ను సందర్శించడానికి దూర ప్రాంతాల నుంచి ప్రజలు ఇక్కడికి వస్తారు. ఇది మాత్రమే కాదు.. ఇక్కడి ప్రజలు అర్ధరాత్రి సూర్యుడిని చూడటానికి ట్రెక్కింగ్‌కు కూడా వెళతారు. ఈ సమయం ఆ దేశ ప్రజలకు చాలా ప్రత్యేకమైనది. అందమైన దృశ్యాలు నార్వే దేశంలో అందాలకు కొదవ లేదు. ఇక్కడి అందం ఎంతగా ఉంటుందంటే.. అర్ధరాత్రి బోటింగ్, ట్రెక్కింగ్ చేస్తూ ప్రజలు ఇక్కడ తిరుగుతారు. చాలా దూరం నుంచి వచ్చే పర్యాటకులు ప్రతి సంవత్సరం ప్రజలు నార్వేజియన్ నగరమైన ట్రోమ్సోకు ఉత్తర దీపాలను చూడటానికి వస్తారు. దీనిని అరోరా బోరియాలిస్ అని కూడా పిలుస్తారు. ఈ దీపాలను చూడటానికి ఉత్తమ సమయం నవంబర్ నుంచి ఫిబ్రవరి మధ్య ఉంటుంది. ఎందుకంటే ఈ సమయంలో రాత్రులు చాలా ఎక్కువగా ఉంటాయి. ఈ సమయంలో సూర్యుడు అస్తమించడు. ఇక్కడ దాదాపు 24 గంటలూ సూర్యరశ్మిని ఆస్వాదించవచ్చు.



